ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.08.10.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు రేపు మధ్యాహ్ననికి వాయిదా వేసింది.
2. రాష్ట్రంలో డిజిటల్ పరంగా విజయవంతంగా అనుసంధానమైన T-Fiber పైలట్ గ్రామాలు జాతీయ గుర్తింపు పొందాయి.
3. సంక్షేమ గురుకుల విద్యా సంస్థల భవనాలకు అద్దెలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని BRS ఆరోపించింది.
4. మూడు జిల్లాల్లో రేపు భారీ వర్షాలు, హైదరాబాద్ లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

-------------------------------

**HC BC RESERVATIONS**

స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో రేపు విచారణ జరగనుంది. ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని డివిజనల్ ధర్మాసనం ఈరోజు ఈ పిటిషన్ల పై మధ్యాహ్న భోజనం తర్వాత విచారణను కొనసాగించింది. దీనికి సంబంధించి పలు పిటిషన్లను హైకోర్టు విచారణకు స్వీకరించింది. రాష్ట్ర లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించగా, మొదటి దశ ఎన్నికలకు రేపు నోటిఫికేషన్ విడుదల కానుంది.

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సంఘ్వీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని ప్రధాన న్యాయమూర్తి

ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదే అంశానికి సంబంధించి  సుప్రీంకోర్టు కొట్టివేసిన పిటిషన్ వివరాలు కావాలని ప్రధాన న్యాయమూర్తి కోరారు.

**MSL**

-------------------------

**T – FIBER**

ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో తెలంగాణలోని T-ఫైబర్ పైలట్ గ్రామాలు పెద్దపల్లి జిల్లాలోని అడవి శ్రీరాంపూర్, రంగారెడ్డి జిల్లాలోనికాజిపల్లె, నారాయణపేట్ జిల్లాలోని మద్దూర్, సంగారెడ్డి జిల్లాలోని సంగూపేట లకు జాతీయ హోదా లభించింది. డిజిటల్ పరంగా అనుసంధానం విజయవంతంగా ముగిసినందుకు వాటికి ఈ గుర్తింపు లభించింది. ఈ విజయం ఇతర రాష్ట్రాలకు ఆదర్శమని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాధిత్య సింధియా అభివర్ణించారు. గ్రామీణ బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ కోసం తెలంగాణ రాష్ట్రం అనుసరిస్తున్న వినూత్న విధానాన్ని ఆయన అభినందించారు. కేంద్ర మంత్రి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబు పాల్గొని మాట్లాడుతూ... భారత్ నెట్ అమలును వేగవంతం చేయడానికి, రైట్ ఆఫ్ వే సవాళ్లను పరిష్కరించడానికి, జాతీయ రాష్ట్ర డిజిటల్ ఆస్తులను రక్షించడానికి, సైబర్ భద్రతా ఫ్రేమ్ పనులను బలోపేతం చేయడానికి కేంద్రంతో భాగస్వామ్యం అయి పని చేసేందుకు రాష్ట్రం నిబద్ధతతో ఉందని పునరుద్ఘాటించారు.

**MSL**

------------------------

**Jubilee Hills:**

హైదరాబాద్ జూబ్లీహిల్ ఉప ఎన్నికకు రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశాయి. బిజెపి  ముగ్గురు సభ్యుల కమిటీ సీనియర్ నాయకులలో సంప్రదింపులను పూర్తి చేసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకు నివేదికను సమర్పించింది. కాంగ్రెస్ పార్టీ కూడా మూడు పేర్లను షార్ట్ లిస్ట్ చేసింది ఒకటి లేదా రెండు రోజుల్లో అభ్యర్థి పేరును ప్రకటించనుంది. కాగా. బిఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ భార్య

మాగంటి సునీత పేరును ప్రకటించిన సంగతి తెలిసిందే.... సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం తరువాత జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుంది.

**DESK**

-------------------------

**Bye-poll:**
హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని రాజకీయ ప్రచార ప్రకటనలను, ప్రచురించే ముందు లేదా ప్రసారం చేసే ముందు మీడియా ధృవీకరణ పర్యవేక్షణ కమిటీ (MCMC) నుండి ముందస్తు అనుమతి పొందాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి GHMC కమిషనర్ R.V. కర్ణన్ స్పష్టం చేశారు. GHMC ప్రధాన కార్యాలయంలో MCMC మీడియా సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ.... ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఎలక్ట్రానిక్ మీడియా, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, ఈ-పేపర్‌లు, రేడియో, ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ ప్లాట్‌ఫామ్‌లలో ప్రకటనలు మొదలైనవన్ని కూడా MCMC నుండి ముందస్తు అనుమతి పొందాలని ఆయన అన్నారు.

**DESK**

---------------------------

**Guidelines:**
దీపావళి పండుగకు తాత్కాలిక ప్రాతిపదికన బాణసంచా విక్రయించడానికి లేదా వాటిని నిల్వ ఉంచే వ్యక్తులు, వ్యాపారాల కోసం సైబరాబాద్ రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లు వేర్వేరు నోటిఫికేషన్‌లను జారీ చేశాయి. చట్టం ప్రకారం దరఖాస్తుదారులు లైసెన్స్ లు పొందాల్సి ఉందని పోలీస్ జోనల్ డిప్యూటీ కమిషనర్లు ద్వారా లైసెన్స్‌లు పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను ఈ నెల 16న లేదా అంతకు ముందు cybpms.telangana.gov.in లేదా cyberabadpolice.gov.in వెబ్ సైట్ లో ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

**DESK**

--------------------------

**Group-I**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను గ్రూప్-I పరీక్షలను రద్దు చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె. కవిత ఈరోజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని గన్ పార్క్ వద్ద నిర్వహించిన నిరసనకు నాయకత్వం వహించి కవిత మాట్లాడుతూ, గ్రూప్-I పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

**PTC/HYD**

-----------------------

**BRS**

ప్రతిష్టాత్మక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు తమ భవన అద్దెలు చెల్లించలేక మూసివేత అంచుకు చేరుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు ఈరోజు ఆరోపించారు. ఇది అవమానకరమైన, హృదయ విదారక పరిణామమని ఆయన అభివర్ణించారు. లక్షలాది మంది పేద విద్యార్థుల జీవితాలను మార్చిన గురుకుల పాఠశాలలను మూసివేయడం తెలంగాణ పాలనలో ఒక చీకటి అధ్యాయమని ఆయన ఆరోపించారు.

**MSL**

-------------------------------

**Paddy:**

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా కనీస మద్దతు ధర పొందవచ్చని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులను కోరారు. తిప్పర్తి వ్యవసాయ సహకార సంఘంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... వరిలో 17 శాతం కంటే ఎక్కువ తేమ లేకపోతే 72 గంటల్లో నగదు చెల్లింపు జరుగుతుందని హామీ ఇచ్చారు. తిప్పర్తి కొనుగోలు కేంద్రం గత సంవత్సరం 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది.

**PTC/NLG**

---------------------

**POSHAN MAAH:**
పోషణ్ మాహ్ ప్రచారంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది ములుగు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అత్తూరునాగారం శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారిణి ప్రేమలత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పోషకాహార ప్రదర్శనను నిర్వహించారు. పోషకాహారం ప్రాముఖ్యత గురించి CPDO ప్రేమలత మాట్లాడుతూ....

**(BYTE - CPDO)**

**PTC/MLG**

--------------------------

**Budhavaaram Bodhana:**
ఈ రోజు అంటే బుధవారం బోధన కార్యక్రమం పేరుతో విద్యార్థులకు కష్టమైన పాఠాలు బోధించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను కోరారు. నగునూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఇంగ్లీష్ పాఠం బోధనను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంగ్లీష్ పాఠంలో విద్యార్థులకు కీలక అంశాలను బోధించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు కష్టమైన పాఠాలు నేర్చుకోవడానికి సరైన వేదికను అందిస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

**PTC/KMN**

-------------------------

**Weather:**

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ సాయంత్రం నాటికి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. యాదాద్రి-భువనగిరి, నల్గొండ, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లో కూడా ఇలాంటి పరిస్థితులో ఉంటాయని తెలిపింది. హైదరాబాద్

ఉత్తర, మధ్య ప్రాంతాలలో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసింది.

**DESK**

-------------------

**PM Dhan Dhanya Programme:**

ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను అమలు చేయడంలో జనగామ జిల్లా విజయవంతమవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ, నీతిఆయోగ్ నిర్వహించిన వీడియో సమావేశంలో ఈ రోజు ఆయన మాట్లాడుతూ, ఈ పథకాన్ని అమలు కోసం తెలంగాణ నుండి జనగామ జిల్లాను ఎంపిక చేసినట్లు తెలిపారు. పంట ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, స్వల్ప దీర్ఘకాలిక రుణ సౌకర్యాలను పొందడం ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకున్నారు.

**PTC/JGN**

---------------------

**Cough Syrap:**

రెండు దగ్గు సిరప్‌లు రిలైఫ్" సిరప్, బ్యాచ్ నం.: LSL25160, రెస్పిఫ్రెష్ TR" దగ్గు సిరప్ బ్యాచ్ నం.: R01GL2523లు అత్యంత విషపూరితమైన డైథిలిన్ గ్లైకాల్ (DEG)తో కల్తీ అయ్యాయని మధ్యప్రదేశ్ ప్రభుత్వ డ్రగ్ టెస్టింగ్ లాబొరేటరీ నుండి రాష్ట్ర ఔషధ నియంత్రణ పాలన యంత్రాంగానికి హెచ్చరిక జారీ చేసింది.

**DESK**

---------------------

**SURVARAM**

సిపిఐ మాజీ జాతీయ జనరల్ సెక్రెటరీ సురవరం సుధాకర్ రెడ్డి నాయకత్వం, నిజాయితీ, ఆయన అందించిన సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు గుర్తుచేసుకున్నారు. ఓల్డాపూర్‌లో జరిగిన సుదాకర్ రెడ్డి సంస్మరణ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. సురవరం నాయకత్వ లక్షణాలను గుర్తు చేసుకున్నారు. పార్టీ శ్రేణులకు అతీతంగా అనేక మంది నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**PTC/NGK**

-------------------------

**NACS**

భారత ప్రభుత్వం ధృవీకరించిన సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం జాతీయ సైబర్ భద్రతా అకాడమీ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా, పిజి డిప్లొమా, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్‌లో మాస్టర్ ప్రోగ్రామ్‌లతో సహా బహుళ కోర్సులను అందిస్తోందని అకాడమీ ఒక ప్రకటనలో తెలియజేసింది. కోర్సు వ్యవధి ఆరు నెలల నుండి ఒక సంవత్సరం వరకు ఉంటుంది. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్ లేదా పిజి వంటి అర్హతలు ఉన్న దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు www.nacsindia.orgలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా వివరాల కోసం 7893141797 పై సంప్రదించవచ్చు.

**DESK**

-------------------------



**GROUP-I:**Telangana Jagruti president K Kavita today demanded the government and Telangana state Public Service Commission to cancel the Group-I exams and

reconduct to do justice to the unemployed. She led a protest at Gun Park in Hyderabad. Speaking on the occasion, she alleged that in appropriations took place in conducting Group -I exams. She demanded the authorities to stop the appointment process immediately and reconduct the exam. ---PTC/HYD 6

**GUIDELINES:** The Cyberabad and Rachakonda Police Commissionerates have issued separate notifications for individuals and businesses intending to sell or possess firecrackers on a temporary basis for Diwali festival. Accordingly, applicants must obtain licenses under the Explosives Act, 1884, and the Explosives Rules, 1983 (amended in 2008). Licenses will be issued by the Zonal Deputy Commissioners of Police and applications must be submitted online only at cybpms.telangana.gov.in or cyberabadpolice.gov.in on or before 16th of this month. Any violations will attract strict penal action. ---Desk 8

**BUDHAVAARAM BODHANA:** Karimnagar District collector Pamela Satpathi today asked the officials to teach difficult lessons to students under Budhavaram Bodhana programme. She examined the teaching of tenth class English lesson at Nagunoor Jilla Parishat High School. She taught students key points in the English lesson of tenth class on the occasion. She said the programme provides right platform for students to learn difficult lessons. ---PTC/KMN 6

**JUBILEE HILLS:** Political parties speed up selection process of c their candidates for Jubilee Hill bye-poll. The BJP 3-member committee completed its consultations among the senior leaders and submitted its report to party state President N Ramachander Rao. The Congress party also short listed three names and expected to announce the candidate name in a day or two. The BRS has announced the name of Maganti Sunitha, widow of Maganti Gopinath, as the candidate. It may be known that the Jubilee Hills assembly constituency is going for bye-poll following the demise of sitting MLA Maganti Gopinath. The Election Commission of India has announced the schedule and the polling will be held on 11th of next month. ----Desk 10

-



**WEATHER:** Met officials today warned that scattered gales and heavy rain are likely by this evening in a few districts in the state. The districts include Yadadri-Bhongir, Nalgonda, Rangareddy, Nagarkurnool, Mahabubnagar, Wanaparthy, Narayanpet, Gadwal, and Bhadradri-Kothagudem districts. They further informed that along with gale moderate rain likely in the north and central parts of Hyderabad. --- Desk 6

**HC-BC RESERVATIONS:** Congress Rajya Sabha member and senior advocate Abhishek Manu Singhvi argued the case on behalf of the state government. The

Chief Justice made it clear that all petitions will be together taken up for hearing. He sought details of the petition filed in the Supreme Court on the same issue and observed that the Apex Court dismissed the petition as it wanted High Court to hear the matter. MSL10

**BYE-POLL:** Hyderabad District Election Officer and GHMC Commissioner R.V. Karnan, today emphasized that all political campaign advertisements related to the Jubilee Hills Assembly by-election must obtain prior approval from the Media Certification and Monitoring Committee (MCMC) before publication or broadcast. He inaugurated the MCMC and Media Centre at the GHMC Head Office in the wake of bye-poll to Jubilee Hills assembly constituency. He said advertisements in electronic media, local cable networks, social media, e-papers, radio, and other online and all electronic platforms must receive prior clearance from the MCMC once the election schedule is announced. ----Desk 9

**PADDY:** Nalgonda District collector Ila Tripathy urged the farming community to bring quality paddy to purchasing centers to get MSP. Speaking after opening a Paddy Purchasing Centre at Tipparthy agricultural cooperative society, the collector assured that the payment will be done in 72 hours if the paddy is not containing more than 17 per cent moisture. The Tipparthy purchasing centre procured 75000 metric tons paddy last year. ---PTC/NLG 6



**NACS:**The National Academy of Cyber Security has invited online applications from eligible candidates across Telangana for its Government of India certified online training programmes in Cyber Security and Ethical Hacking. The academy is offering multiple courses including Cyber Security Officer, Diploma, PG Diploma, and Master Programmes in Cyber Security & Ethical Hacking. Course durations range from six months to one year, and successful candidates will receive a government-recognized certificate. Applicants with qualifications like Intermediate, Diploma, Degree, Engineering, or PG are eligible to apply. Interested candidates can apply online at www.nacsindia.org. or details can be obtained by contacting number - 7893141797. ---Desk 10

**BRS**: BRS Working President K Tarakarama Rao today held Chief Minister Revanth Reddy and the state government responsible for allowing prestigious Welfare Gurukul Educational Institutions to reach the verge of closure due to non-payment of building rents. In a statement, he condemned it and called it a

disgraceful and heartless act. He said locking up Gurukul schools that changed the lives of lakhs of poor students is a dark chapter in Telangana's governance. He alleged that the Chief Minister, who also holds the Education portfolio, of gross negligence, stating that rent arrears have been pending for nearly a year. ---MSL8

**PM DHAN-DHANYA PROGRAMME:** Jangaon District collector Rizwan Basha Sheikh today exuded confidence that the district will excel in implementing Pradhan Mantri Dhan Dhanya Krishi Yojana. Speaking at a video conference held by the Union Agriculture Ministry and Niti Aayog, he said Jangaon district has been chosen to implement the scheme from Telangana. The programme is aimed at increasing the productivity, encouraging crop diversification, sustainable agriculture practices, short and ease of obtaining long term credit facilities. He asked the concerned officials of agriculture allied departments to work collectively to achieve the desired results and asked them to prepare an action plan. ----PTC/JGN 9



**COUGH SYRUP:** The State Drugs Control Administration has received an alert from the Drug Testing Laboratory, Government of Madhya Pradesh, Bhopal, regarding laboratory reports that have declared two cough syrups as adulterated with Diethylene Glycol (DEG), a highly toxic substance. As per an official statement, they are "Relife" Cough Syrup, Batch No.: LSL25160, Manufactured By M/s. Shape Pharma Pvt. Ltd., Gujarat and "Respifresh TR" Cough Syrup Batch No.: R01GL2523 Manufactured By: M/s. Rednex Pharmaceuticals Pvt. Ltd. DESK7

**POSHAN MAAH:** As part of Poshan Maah campaign, Anganwadi staff are creating awareness about nutritious food to lactating mothers and pregnant women at Anganwadi centers in Mulugu district. Atturunagaram Child Development Project officer Premalatha organized an exhibition of nutritious food at government hospital premises. Speaking about the importance of nutrition, CPDO premalatha says …….**(Sound Byte – CPDO)** PTC/MLG 6

**T-FIBER:** T-Fiber pilot villages of Telangana state have received National recognition for their digital inclusion success at the India Mobile Congress held at Yashobhoomi in Delhi. Union Communications minister Jyothiradhitya Scindia described the initiative as a role model for other states and congratulated Telangana State for its innovative approach for rural broadband connectivity. State IT Minister D Sridhar Babu who took part in a round table conference chaired by

the Union minister, reaffirmed the state's commitment to partnering with the Center to accelerate Bharat net implementation, resolve Right of Way challenges and strengthen Cyber security frame works to protect National and State digital assets. MSL 10

**SURVARAM:** State Tourism Minister Jupally Krishna Rao today recalled the discipline, Sincere, and principled services of CPI former National General Secretary Survaram Sudhakar Reddy. Speaking at a memorial meeting held at Kolhapur, the minister recalled the leadership qualities of Suravaram. Several Leaders across the party lines have attended the meeting. PTC/NGK 5



**LEAD HC-BC RESERVATIONS:** The High Court today adjourned till 2:15 pm tomorrow the further hearing on a bunch of petitions with respect to 42 percent BC reservations in Local bodies. The divisional bench headed by Chief Justice Aparesh Kumar Singh continued hearing post-lunch today. The High court clubbed several petitions in this regard for hearing.

It may be recalled that the State Election commission had announced the schedule of local body elections under which the notification for the first phase elections to be released tomorrow. MSL 8

**HEADLINES**

1. Telangana High Court Adjourned hearing till tomorrow afternoon over the petitions relating to 42 percent reservations for Backward classes.
2. T-Fiber pilot villages received national recognition for their digital inclusion success.
3. BRS alleged that the government neglected welfare Gurukul education Institutions by not paying building rents.
4. Heavy rains likely in three districts and moderate rains in Hyderabad today and tomorrow

**ORDER**

LEAD HC-BC RESERVATIONS – HC BC RESERVATIONS – T FIBER – JUBLIEE HILLS- BY POLL – GUIDELINES – GROUP I -

**BREAK**

BRS – PADDY – POSHAN MAAH - BUDHAVAARAM BODHANA – PM DHAN DHANYA -WEATHER – NACS - COUGH SYRUP – SURVARAM – OTHER ITEMS IF ANY…